# స్వర్ణ పంచాయతీ పోర్టల్ లోనే ఇంటి పన్నులు చెల్లించాలి

## పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 16 :** వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఇంటి యాజమానులు స్వర్ణ పంచాయతీ పోర్టల్ కి చెందిన ఆన్ లైన్ లోనే ఇంటి పన్నులు, నీటి పన్నులతో పాటు ఇతర పన్నులు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పన్నులు ఆన్ లైన్ లో చెల్లించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు తొలగి పోతాయాని చెప్పారు. ఇంటి పన్నులు, నీటి పన్నుల కోసం పంచాయతీ సిబ్బంది వచ్చిన ఆన్ లైన్ విధానంలో చెల్లించడం వలన పంచాయతీ ఆకౌంట్ కు నేరుగా జమ అవుతుందని చెప్పారు. పంచాయతీ సిబ్బంది చేతికి మాత్రం డబ్బులు ఇవ్వరాదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఆర్థిక కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి స్వర్ణ పంచాయతీ పేరుతో డిజిటల్ పోర్టల్ ను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఆయా సచివాలయాల్లోకి వెళ్లి ఆన్ లైన్ లో పన్నులను చెల్లించాలని కోరారు. పాత ఇంట పన్నులు, నీటి పన్నులు కూడ ఆన్ లైన్ లో చెల్లించాలని చెప్పారు. పంచాయతీ సిబ్బంది చేసే అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు వీలు ఉంటుందని చెప్పారు. ప్రజలు మోస పోకుండా ఉండేందుకు వీలు ఉంటుందని ఈ విషయాన్ని ప్రజలు అందరూ గ్రహించాలని కోరారు. ఆన్ లైన్ లో పన్నులు కట్టిన తర్వాత రసీదు కూడ తీసుకోవాలని కోరారు. ఇంటి పన్ను లకు సంబంధించిన అన్ని రకాల పన్నులు ఆన్‌లైన్‌లోనే జమ చేయాలని కోరారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా ఉంటుందని చెప్పారు. కాబట్టే ప్రజలు కూడ పంచాయతీ సిబ్బంది చేతికి డబ్బులు ఇవ్వకుండా స్వయంగా ఆన్ లైన్ లో చెల్లించాలని కోరారు. పన్నులు చెల్లించేందుకు డబ్బులు పంచాయతీ సిబ్బంది చేతికి జవాబుదారి ఉండదని చెప్పారు.

# పల్లెల్లో ప్రాణాలు తీస్తున్న నాటు సారా

## అధికారుల కళ్ల ముందే అక్రమ తయారీఅమ్మకాల యాధృచ్ఛిక దందా





ఆత్మకూరు/ **కదిలించే వార్త/ నవంబర్ 16 :** గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ నాటు సారా తీరని దాహంలా మానవ ప్రాణాలను లాగేస్తోంది. చవక ధరకు సులభంగా లభిస్తుందన్న కారణంతో పేద ప్రజలు నకిలీ మద్యం సేవించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయితే చాలు గల్లీల్లో గ్లాసులు మోగుతాయి పలు పల్లెల్లో సాయంత్రం మొదలైన వెంటనే నాటు సారా విక్రయం ఊహించని రీతిలో పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. వృద్ధులే కాదు, యువత కూడా నాటుసారాకు బానిసలవుతుండటంతో కుటుంబాల్లో కలహాలు, అప్పులు, ఆరోగ్య సమస్యలు నిత్యకృత్యంగా మారిపోయాయని "ఇంటి సంపాదన అంతా మద్యం దుకాణాలకే పోతుంది. పిల్లల చదువు, కుటుంబ శాంతి అన్నీ నాశనమవుతున్నాయి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీవారి మెట్టు వద్ద ఘనంగా కార్తీక వనభోజనం



తిరుపతి, **కదిలించే వార్త/ నవంబర్ 16 :**పవిత్ర కార్తీకమాసం సందర్భంగా ఆదివారం శ్రీవారి మెట్టు వద్ద గల పార్వేట మండపంలో కార్తీక వనభోజన కార్యక్రమం జరిగింది. ఉదయం 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవరులను ఊరేగింపుగా పార్వేటిమండపానికి తీసుకొచ్చారు. స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం పార్వేట మండపంలో మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు కార్తీక వనభోజనోత్సవం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో శ్రీమతి పి.వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, సూపరింటెండెంట్ లు శ్రీ రాజ్ కుమార్, రమేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ లు శ్రీ ధనశేఖర్, శ్రీ ముని కుమార్, అర్చకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఘనంగా కవిసమ్మేళనం

## గ్రంథాలయాలయాలు సామాజిక చైతన్య కేంద్రాలు – డాక్టర్ వి.ఆర్ రాసాని



తిరుపతి,**కదిలించే వార్త/ నవంబర్ 16 :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక అన్నమయ్య కూడలిలోని గ్రేడ్ 1 శాఖ గ్రంధాలయం నందు కవిసమ్మేళన కార్యక్రమాని ప్రజా కళావేదిక వ్యవస్థాపకులు అరవ జయపాల్, గ్రందాలయాధికారి జె.శివ ప్రసాద్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, రచయిత వి.ఆర్. రాసాని, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు, డాక్టర్ డి. యువశ్రీ, సహాయ ఆచార్యలు, పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, తిరుపతి సీనియర్ జర్నలిస్టు శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన వి.ఆర్. రాసాని మాట్లాడుతూ పుస్తకమే గురువు స్నేహితుడు అన్నారు. సామాజిక జీవన మార్గదర్శి జనానోపదేశం చేసే తల్లి తండ్రిలాంటిదన్నారు. ఎదురీత అస్త్రమైతే అనే స్వీయ కవితను వినిపించారు. డాక్టర్ డి. యువశ్రీ మాట్లాడుతూ జ్ఞానమే నిజమైన సంపద అన్నారు. ఆలోచనల విస్తరణకు వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. డిజిటల్ గ్రంధాలయాల యుగంలోకూడ ముద్రిత అక్షరాల ప్రాధాన్యత తగ్గలేదన్నారు. గుత్తా హరి సర్వోత్తమ నాయుడు మాట్లాడుతూ పుస్తకమున్నచోట వెలుగు వుంటుందన్నారు. నాగరికతకు గుర్తు అక్షర జ్ఞానమే ఆన్నారు. అరవ జయపాల్ మాట్లాడుతూ పుస్తక అధ్యయనంతోనే సామాజిక చైతన్యం సాధ్యమన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన కవులు వారి కవిత్వాలు ఆలపించగా, జానపద కళాకారులు పాటలతో కార్యక్రమాన్ని రంజింప చేశారు. తదనంతరం గ్రంధాలయాధికారి జె.శివ ప్రసాద్ కవులు జాన పద కళా కారులందరినీ దుశాలువ, మేమొంటోలతో సన్మానించారు. చివరగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన కవులందరినీ సన్మానించడం చాల సంతోషంగా వుందన్నారు.

# రాయలసీమ ఊపిరి,అస్తిత్వమే శ్రీబాగ్ ఒడంబడిక



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 16 :** శ్రీ బాగ్ ఒప్పందం జరిగి 88 సంవత్సరాలు కావస్తున్నా ఈ సందర్భంలో అనంతపురంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఈరోజు ఉదయం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బారావు గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి 100%ువీజ% రామాంజనేయులు అధ్యక్షత వహించగా..శ్రీ బాగ్ ఒప్పందం యొక్క ప్రాధాన్యత, చారిత్రక నేపధ్యాన్ని వేమన అధ్యయన వేదిక నాయకులు అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి వివరించగా, రాయలసీమ కథా రచయిత బండి నారాయణస్వామి భౌగోళిక, సాంస్కృతిక, రాజకీయ రాయలసీమ నేపథ్యాన్ని, అవసరాన్ని ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశంలో వివరించారు. అలాగే జలసాధన సమితి నాయకులు అడ్వకేట్ రామ్ కుమార్ రాయలసీమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాన్ని, వివక్షతను తెలియజేస్తూ అలాగే కోస్తాంధ్ర నాయకులు కృష్ణ, తుంగభద్ర జలాలను రాయలసీమకు కాకుండా ఏ విధంగా కోస్తాకు తరలించారు.. అందులోనూ రాయలసీమ కోల్పోయిన భూభాగాలను, ఖనిజ, నీటి వనరులను ఏ విధంగా కోల్పోయింది దీని వల్ల జరిగిన నష్టాన్ని చాలా వివరణాత్మకంగా తెలియజేశారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమకు రావాల్సిన రాజధాని కృష్ణా పెన్నర్ ప్రాజెక్టు, అలాగే ఇతర ప్రాజెక్టులు ఏ విధంగా రాయలసీమ కోల్పోయిందనేది తెలియజేశారు. రాయలసీమ సాధించాల్సిన అనేక హక్కులను, అవసరాలను తెలియజేశారు. రాయలసీమలోని ప్రజానీకం గతం కన్నా నేడు ఎంతో చైతన్యవంతమై ఆలోచిస్తోంది. ఈ చైతన్యం మరింత లోతుగా విద్యార్థులు, యువకులు, అన్ని రకాల ప్రజలలోకి వెళ్లి బలమైన ఉద్యమ రూపం తీసుకున్నప్పుడు రాయలసీమ హక్కులు, ఆకాంక్షలు నెరవేరుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజా కళామండలి నాయకులు, రాయలసీమ విద్యావంతులు వేదిక, రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి,అనంత హక్కుల పోరాట సంఘం సోమర రాహుల్, తెలుగు వెలుగు టీవీ రెడ్డి, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాకే హరి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు వేమన, రాయలసీమ యువ నాయకులు అశోక్ రెడ్డి మరియు ఎస్కేయూ రామాంజీ, రాయలసీమ విద్యార్థి శక్తి హరిత, పౌర హక్కుల సంఘం నాయకులు ఆదినారాయణ, రాయలసీమ ఉద్యమకారులు, రచయితలు, మేధావులు, విద్యార్థులు, కుల సంఘాల నాయకులు పాల్గొని రాయలసీమ ఉద్యమానికి తమ మద్దతులను సంఘీభావాన్ని ప్రకటించారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగుర వేస్తాం

## -50 కుటుంబాలు టిడిపిలో చేరిక

## పులివెందుల ఇన్ ఛార్జ్ బీటెక్ రవి



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 16 :** పాత, కొత్త కలయికతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగుర వేస్తామని టిడిపి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గండి రోడ్డులో ఉన్న రాయల్ లాడ్జిలో టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో చింతలమడుగుపల్లెకు చెందిన తిప్పారెడ్డి, పొట్టి పాటి మోహన్ రెడ్డి, శివారెడ్డి, సాదక్ వలి. బెర్హాలి అబ్దుల్ మాలీక్, గాజులపేట కు చెందిన గంగ నర్సీ బాబు, హుసేన్ ఖాన్, ఇమాములు, గఫూర్, షరీఫ్, ఉమ్మర్, మహమ్మద్, గౌస్, మహమ్మద్ ఆలీ, షాకీర్, సోహెల్, ఇస్మాయిల్, బావల్లి, బాష సఫాన్ తో పాటు 50 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు. దీంతో టిడిపి లో చేరిన వారందరికి పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పార్టీ కండువాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి కార్యకర్తలుగా ఉండి కొన్ని కారణాల వలన మౌనంగా ఉన్న నాయకులు అందరూ టిడిపి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి పార్టీ మీద అభిమానంతో వైసీపీ నుంచి తిరిగి పార్టీలో చేరడం జరిగిందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు పాత టిడిపి కార్యకర్తలు అందరూ పాత గూటికి వచ్చారని చెప్పారు. పక్కిర్ పల్లె, కాలేజీ రోడ్డులో ఉన్న వైసీపీకి చెందిన వారందరూ కూడ సిఎం చంద్రబాబు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి పార్టీలో చేరారని తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేగా గెలవాలంటే 60 వేల ఓట్లను సాధించాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలిస్తే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఈజీగా ఓట్లు సాధించేందుకు ఉంటుందనే నేపంతో పార్టీలోకి వచ్చే వారిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. గత 30 సంవత్సరాల నుండి కూడ ఆయా గ్రామాల్లో వైసీపీకి చెందిన నేతలే ఏక పక్షంగా సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు అవుతున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల్లో టిడిపి కార్యకర్తలు అందరిని వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచులు, జడ్పీటీసీలు చేస్తే తప్పా టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే గా గెలిచే అవకాశం ఉంటుదని భావించినట్లు చెప్పారు. అలాగే ప్రజలతో సంబంధాలతో పాటు అభివృద్ధి పనులు చేసేందుకు వీలు ఉంటుందని చెప్పారు. మంచి ఉద్దేశంతో టిడిపిలో కార్యకర్తలు చేరడం జరిగిందని చెప్పారు. పాత, కొత్త కలయికతో స్థానిక సంస్థ ఎన్నికల్లో సమన్వయం చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో వేంపల్లెలో టిడిపి జెండాను ఎగుర వేయడం జరుగుతుందని చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలు అందరూ పార్టీ కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డిలతో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# క్లాప్ మిత్రలకు చెల్లించని జీతాలు

## అయోమయంలో పారిశుద్ధ్య కార్మికులు




వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 16 :** గ్రామంలోని వీధులన్నీ పరిశుభ్రంగా తీర్చి దిద్ది ప్రజా రోగ్యాన్ని కాపాడే క్లాప్ మిత్రలకు (హరిత రాయబారులు) గత రెండు నెలలుగా జీతాలను పంచాయతీ అధికారులు చెల్లించలేదు. దీంతో జీతాలు రాక పోవడంతో క్లాప్ మిత్రలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు అయోమయంలో పడ్డారు. వేంపల్లెలోని చెత్త నుంచి సంపద తయారి కేంద్రం లో 28 మంది క్లాప్ మిత్రకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. నెలకు రూ 6 వేలు జీతాలతో పని చేస్తున్నప్పుటికి జీతాలు సకాలంలో రావడం లేదు. ప్రతి ఇంటిని తిరిగి తడి, పొడి చెత్తను సేకరించి ఊరి బయట ఉన్న సంపద కేంద్రాన్ని చేరుస్తూ ప్రజల మన్ననలను క్లాప్ మిత్రలైన పారిశుధ్య కార్మికులు పొందుతున్నారు. పంచాయతీలో నిధులు ఉన్న అధికారులు మాత్రం జీతాలు ఇవ్వడం లేదు. పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న అధికారికి చెక్ పవర్ లేని కారణంగా జీతాలు ఇవ్వడంలో ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తున్నది. జీతాలు కాని, పంచాయతీ పరిధిలో ఏమైనా పనులు చేయాలంటే నిధులు కావాలి అ నిధులు కావాలంటే డిపిఓ గాని డిఎల్ పిఓ గాని చెక్ పై సంతకాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్యం మెరుగు కోసం పారిశుద్ధ్య పనులను క్లాప్ మిత్రలు పని చేస్తున్నారు. అయితే జీతాలు ఇచ్చేందుకు పంచాయతీ అధికారులు సరైన మొగ్గు చూపడం లేదని కార్మికులు అంటున్నారు. పులివెందుల డిఎల్ పిఓ కు చెక్ పవర్ ఉన్నప్పుటికి క్లాప్ మిత్రాలకు పంచాయతీ నిధుల నుండి జీతాలు ఇవ్వక పోవడంతో క్లాప్ మిత్రలు ఇబ్బందులు పడుతున్నారు. అరకొర జీతాలతో పని చేస్తున్నప్పుటికి అధికారులు కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు మొగ్గు చూపడం లేదని వాపోతున్నారు. చెత్తను తీసుకొని వెళ్లేందుకు వేంపల్లెలో 3 ట్రాక్టర్లు, 3 టాటా ఎసిలు, 12 రిక్షాలు ఉన్నాయి. అయితే 3 ట్రాక్టర్లు, 3 టాటా ఎసిలు, 2 రిక్షాలు మాత్రమే కార్మికులు ప్రతి రోజూ చెత్త సేకరణ చేస్తున్నారు. 10 రిక్షాలను మరమ్మత్తులు చేసేందుకు నిధులు లేక పోవడంతో మూలన పడ్డాయి. మాటల గారడీతో కాలం అధికారులు వెళ్లబుచ్చుతున్నారుగానీ జీతాలు చెల్లించడం లేదని కార్మికులు అంటున్నారు. బిరువా ఇచ్చారు కాని తెరవడానికి తాళాలు లేవు అనే సామెత లాగ పంచాయతీ పరిస్థితి ఉందన్నారు. అధికారులకు జీతాల విషయమై పదే పదే సమస్యను విన్నవిస్తున్నా పరిష్కారం కావడం లేదని అంటున్నారు. జీతాలు ఇవ్వక పోవడంతో కుటుంబాన్ని పోషించుకోవడానికి తప్పని పరిస్థితిలో కార్మికులు అప్పులు తెచ్చుకొంటున్నారు. దీనికి తోడు రిక్షాలు మరమ్మతులకు గురైతే సొంతంగా డబ్బులు వెచ్చించి బాగు చేయించుకొంటున్నారు. పారిశుధ్య పనులు చేస్తున్న నిరుపేదలైన క్లాప్ మిత్రులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే జీవనం ఎలా సాగించాలన్నారు. పంచాయతీలో నిధులు ఉన్నప్పుటికి పంచాయతీ కార్యదర్శికి చెక్ పవర్ లేక పోవడంతో చెత్త సేకరణ చేసే వాహనాలకు మరమ్మతులు చేసేందుకు డబ్బులు లేక పోవడంతో పంచాయతీ కార్యదర్శి కూడ పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పనులు చేసిన వాటికి బిల్లులు మంజూరు కాక పోవడంతో ముందుగా సొంతం డబ్బులు ఖర్చు చేసి పనులు చేసేందుకు సహసించడం లేదు. డిఎల్ పిఓ కాకుండా పంచాయతీ కార్యదర్శికి చెక్ పవర్ ను జిల్లా అధికారులు ఇస్తే పంచాయతీలో పారిశుధ్యం పనులతో పాటు కార్మికులందరికి సకాలంలో జీతాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని పలువురు అంటున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను క్లాప్ మిత్రలకు జీతాలు మంజూరు చేయాల్సి ఉండగా పంచాయతీ జిల్లా అధికారులు మౌనంగా ఉన్నారు. ఇప్పటికైనా వేంపల్లెలో పారిశుధ్య పనులు చేస్తున్న క్లాప్ మిత్ర కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. జీతాలు విషయమై పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డిని వివరణ కోరగా క్లాప్ మిత్రలకు జీతాలు ఇవ్వాల్సిన విషయం నిజమేనని అయితే తనకు జీతాలు ఇచ్చేందుకు చెక్ పవర్ లేదన్నారు. క్లాప్ మిత్రలకు జీతాలను డిఎల్ పిఓ చేయాల్సి ఉందని చెప్పారు. ఇదివరకే జీతాలపై ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సమ్మిట్

రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 613 ఒప్పందాలు

ఫలించిన విశాఖ సమ్మిట్

చంద్రబాబు కృషితో చేసుకున్న ఒప్పందాలన్నీ మూడున్నరేళ్లలో

పూర్తి అయి ఆచరణలోకి వస్తాయి

ముఖ్యంగా 90% ఉద్యోగలు ఇక్కడివారికే వస్తాయి

ది అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్




అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 16 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్ మార్చేందుకు సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మంత్రి శ్రీ నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు నిలిచింది అని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గంజే నాగరాజు, ఏపి రాష్ట్ర కురుబ సాధికార సమితి సభ్యులు కురుబ నారాయణస్వామి గార్లతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.

**సమావేశంలో వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ...**

ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటమే కాదు, ఆంధ్రప్రదేశ్ పై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించింది. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు గారు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారు ముఖ్యంగా రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు క్యూ కట్టాయి. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధానంగా నిలిచాయి. ఈ సమ్మిట్ లో మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అంచనాలకు మించి పరిశ్రమలు %ూూ% వైపు పరుగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని నిరూపించింది. ఆంధ్రప్రదేశ్ ని పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచింది. జగన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం... చంద్రబాబు గారు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయి, ఇంకా మరిన్ని పరిశ్రమలు వస్తాయి. ముఖ్యంగా మన రాయలసీమ యొక్క సువర్ణయుగం ప్రారంభమైంది అని గొప్పగా చెబుతున్నాను. రాష్ట్రంలో పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా వెళ్లడం.. ఇది ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం అని గర్వంగా చెబుతున్నాను. నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకొచ్చి అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు నాయుడు... నేడు కూడా ప్రతి ప్రాంతానికో ప్రధాన పరిశ్రమను తీసుకొచ్చి అభివృద్ధిలో ముందుంచుతున్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే మేఘా, రెన్యూ, చింతా, బొందాడ, ఆస్త్రా, అదాని, టాటా, అయానా, అగస్త్య వంటి కంపెనీలను రాయలసీమకు తీసుకొచ్చి రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా నిలిపి అభివృద్ధికి బాటలు వేశారు. నేడు సమ్మిట్లో పవర్ సెక్టార్లో కుదుర్చుకున్న అధిక శాతం పెట్టుబడులు రాయలసీమకే రావడం... రాయలసీమ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతోందని ప్రజలు అర్థం చేసుకోవాలి. మన అనంతపురం జిల్లా విషయానికొస్తే.. రెన్యూ పవర్, బ్రైట్ ఫ్యూచర్, ఉర్జా, సెరెంటికా, కర్నూలులో ఈజౌల్, క్రియేటివ్ సెన్సార్ ఇంక్, ఇండిచిప్, ఇండోసోల్, పరిశ్రమలు, సత్యసాయి జిల్లాకు , ఉంజర్, తిరుపతి జిల్లాకు యిామెక్, డైకిన్, రుజా, కడప జిల్లాకు చింతా, హెక్సా, జెన్ రిసోర్ట్స్ వంటి ప్రఖ్యాత కంపెనీలు పెట్టుబడులు పెట్టనున్నాయి. దీంతో ఉమ్మడి అనంతపురము జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా డ్రోన్ హబ్, ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలు రెన్యూవబుల్, తిరుపతి జిల్లా మాన్యుఫ్యాక్చరింగ్, చిత్తూరు జిల్లా టాక్స్ టైల్ హబ్లుగా నిలుస్తున్నాయి.లి రాయలసీమ కేంద్రంగా అపెరల్, ఆటో కాంపోనెంట్స్, ఏరో స్పేస్ రంగాల్లో రూ.1,200 కోట్లతో రేమాండ్ సంస్థ పెట్టుబడులు పెట్టడంతో భవిష్యత్తులో రాయలసీమ ఏరోస్పేస్ సిటీగా వెలగనుంది.లి ఒకప్పుడు నీటి కొరత, విద్యుత్ కొరతతో బాధపడిన రాయలసీమ... నేడు ఎనర్జీని ఎగుమతి చేసే ప్రాంతంగా ఎదగడం మంత్రి నారా లోకేష్ సంకల్పం వల్లే సాధ్యమైంది.లి రాయలసీమలో పరిశ్రమలు స్థాపిస్తే సింగిల్ విండో ద్వారా 21 రోజుల్లో పూర్తి అనుమతులు ఇవ్వడం, అవసరమైన రోడ్ కనెక్టివిటీ, సబ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం వలన ఇది సాధ్యపడడానికి దోహదపడింది.లి గతంలో రాయలసీమలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజ వేసిన కంపెనీలు, ఇప్పుడు ప్రభుత్వ స్థిరత్వం, పారదర్శకత చూసి ముందుకు వస్తున్నాయి.లి ' ప్రమోట్ చేస్తూ, శ్రీ సిటీని ""గా సిఎం చంద్రబాబు నిలబెట్టారు. భవిష్యత్తులో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, మెడికల్ డివైసెస్ రంగాల్లో దేశంలోనే టాప్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా శ్రీ సిటీని ప్రభుత్వం నిలపనుంది.

# తొగటవీర క్షత్రియ భవన్ ఏర్పాటుకు కృషి

## ఎమ్మెల్యే ఆర్ .మాధవి రెడ్డి



కడప **కదిలించే వార్త/ నవంబర్ 16 :** కడప నియోజకవర్గం లో తొగటవీర క్షత్రియ భవన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంజూరు చేసేందుకు కృషి చేస్తానని కడప ఎమ్మెల్యే ఆర్ .మాధవి రెడ్డి హామీ ఇచ్చారు. తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం సంఘం కడప నగర శాఖ ఆధ్వర్యంలో కనుమలోపల్లిలోని 108 శివలింగాల మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో కార్తీకమాస వన భోజన కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ కడప నియోజకవర్గంలో చేనేత భవన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మంజూరు చేసేందుకు కృషి చేస్తానని, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ ను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కడప నియోజకవర్గం నుంచి తొగట వీర క్షత్రియ కార్పొరేషన్ లో కొందరికి భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. చిన్నప్పటి నుంచి తనకు చేనేత వస్త్రాలు అంటే చాలా అభిమానం అని చేనేత వస్త్రాలు ధరిస్తూ ప్రోత్సహిస్తున్నానని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేతలను ఆదరించాలని పేర్కొన్నారు. పొగటవీ ర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా సంఘం తరఫున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మహిళలకు పిల్లలకు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, టేకూరు సుదర్శన్, పల్లా మురళీ కృష్ణయ్య, చౌదం సూరిబాబు, బొమ్మిశెట్టి చంద్రశేఖర్, ఉప్పు శంకర్, సంగీనాథం ఆంజనేయులు, గోవిందు నాగరాజు, పల్లా బాలచౌదన్న, సుంకర రామచంద్రుడు, సిఆర్ఐ సునీల్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనంగా

# వినాయక నగర్ 3 వ సచివాలయం.

నెలల తరబడి సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన దక్కని ఊరట.

ఉద్యోగంలో సచివాలయ సిబ్బంది ఊహలు ఆకాశం ఎత్తు..కానీ పనిలో పురోగతి నిల్.



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 16:** అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోని వినాయక నగర్ మూడవ సచివాలయంలో చిన్న పని చేసుకోవాలన్నా వారి పాదరక్షకలు అరిగిపోయేంత పని అవుతుందని ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో ఒక్కొక్క ఉద్యోగి ఒక్కొక్క తరహా వైఖరితో విమర్శలు నిలుస్తున్నారు. పేరుకే వీరు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు, వీరు చూపించే హోదా మీరు ప్రవర్తించే తీరు ప్రజలను అమాంతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తీరా ఇదేమిటని ప్రశ్నిస్తే మేము చేసేదే లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని అవాకలో చవాకులు పేలుతుంటారు. ఉదాహరణకు వివాహమై భర్త రేషన్ కార్డులో భార్య జత కావాలంటే వీరి సచివాలయానికి తిరిగిన సమయం సుమారు 3 నెలలు గడిచిన కనీసం పురోగతి లేదు. చివరికి అర్జీదారులు కోరింది ఒకటైతే వీరు చేసింది మాత్రం మరొకటి. వీరు చేసింది ఏం లేకున్నా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రేషన్ కార్డు ఈ కేవైసీ ఓటిపి ద్వారా చేసుకొనే వెసులుబాటును తీసుకువచ్చినా, మీరు మాత్రం వేలిముద్ర వేసుకుంటేనే మంచిదని ఉచిత సలహాలను ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీరి నిర్లక్ష్యానికి ఆగ్రహులైన వారు ఫిర్యాదులకు సైతం సిద్ధపడ్డారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా... మైకుల ద్వారా అందివ్య నామస్మరణ చాంటింగ్ ప్రారంభం












పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 16:** ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణంలో.. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు... జిల్లా పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో మైకుల ద్వారా ఏర్పాటుచేసిన శ్రీ సత్య సాయి బాబావారి "దివ్య నామస్మరణ చాంటింగ్"ను స్థానిక శాసన సభ్యులు శ్రీమతి పల్లెసింధూర రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ దివ్యనామస్మరణం గణేశ్ సర్కిల్ నుండి చిత్రాపతి బ్రిడ్జ్ వరకు ప్రతిరోజూ చాంటింగ్ రూపంలో మైకుల ద్వారా ప్రజలు భక్తులకు వినపడేలా ఏర్పాటు చేశారు. ఈ చాటింగ్ ద్వారా ఒక ఆధ్యాత్మిక భావన భక్తులలో ప్రేరేపిస్తోంది. నేటి నుండి ఈ నెల 24 వరకు మైకుల ద్వారా ఈ చాటింగ్ కార్యక్రమం కొనసాగుతుంది. భగవాన్ శ్రీ సత్యసాయి దివ్య నామస్మరణ చాంటింగ్ తో పాటు సాయి కుల్వంత్ హాల్, ప్రశాంతి నిలయం నందు జరుగు కార్యక్రమాలు కూడా ఆడియో ద్వారా ప్రసారం చేయబడునని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు మాజీ మంత్రివర్యులు శ్రీ పల్లె రఘునాథ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి శ్రీ.కె. యన్. నరసయ్య, సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## రాయలసీమ ఊపిరి,అస్తిత్వమే శ్రీబాగ్ ఒడంబడిక..




అనంతపురం **కదిలించే వార్త/ నవంబర్ 16:** స్థానిక నగరంలో శ్రీ బాగ్ ఒప్పందం జరిగి 88 సంవత్సరాలు కావస్తున్నా ఈ సందర్భంలో అనంతపురంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఉదయం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. రౌండ్ టేబుల్ సమావేశానికి 100 టీఎంసీ రామాంజనేయులు అధ్యక్షత వహించగా..శ్రీ బాగ్ ఒప్పందం యొక్క ప్రాధాన్యత, చారిత్రక నేపధ్యాన్ని వేమన అధ్యయన వేదిక నాయకులు అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి వివరించగా, రాయలసీమ కథా రచయిత బండి నారాయణస్వామి భౌగోళిక, సాంస్కృతిక, రాజకీయ రాయలసీమ నేపథ్యాన్ని, అవసరాన్ని ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశంలో వివరించారు. జలసాధన సమితి నాయకులు అడ్వకేట్ రామ్ కుమార్ రాయలసీమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాన్ని, వివక్షతను తెలియజేస్తూ కోస్తాంధ్ర నాయకులు కృష్ణ, తుంగభద్ర జలాలను రాయలసీమకు కాకుండా ఏ విధంగా కోస్తాకు తరలించారు.అందులోనూ రాయలసీమ కోల్పోయిన భూభాగాలను, ఖనిజ, నీటి వనరులను ఏ విధంగా కోల్పోయింది దీని వల్ల జరిగిన నష్టాన్ని చాలా వివరణాత్మకంగా తెలియజేశారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమకు రావాల్సిన రాజధాని కృష్ణా పెన్నర్ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు ఏ విధంగా రాయలసీమ కోల్పోయిందనేది తెలియజేశారు. రాయలసీమ సాధించాల్సిన అనేక హక్కులను, అవసరాలను తెలియజేశారు. రాయలసీమలోని ప్రజానీకం గతం కన్నా నేడు ఎంతో చైతన్యవంతమై ఆలోచిస్తోంది. ఈ చైతన్యం మరింత లోతుగా విద్యార్థులు, యువకులు, అన్ని రకాల ప్రజలలోకి వెళ్లి బలమైన ఉద్యమ రూపం తీసుకున్నప్పుడు రాయలసీమ హక్కులు, ఆకాంక్షలు నెరవేరుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజా కళామండలి నాయకులు, రాయలసీమ విద్యావంతులు వేదిక, రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి,అనంత హక్కుల పోరాట సంఘం సోమర రాహుల్, తెలుగు వెలుగు టీవీ రెడ్డి, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాకే హరి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు వేమన, రాయలసీమ యువ నాయకులు అశోక్ రెడ్డి, ఎస్కేయూ రామాంజీ, రాయలసీమ విద్యార్థి శక్తి హరిత, పౌర హక్కుల సంఘం నాయకులు ఆదినారాయణ, రాయలసీమ ఉద్యమకారులు, రచయితలు, మేధావులు, విద్యార్థులు, కుల సంఘాల నాయకులు పాల్గొని రాయలసీమ ఉద్యమానికి తమ మద్దతులను సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వాయు లింగేశ్వర స్వామి సన్నిధిలో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ సూర్య కాంత్



తిరుపతి, **కదిలించే వార్త/ నవంబర్ 16:** చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ సూర్యకాంత్ కుటుంబ సభ్యులతో ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి చేశారు. వీరికి ఆలయ అధికారులు సాగర ఆహ్వాన పలికి స్వామి అమ్మవార్లను దర్శన భాగ్యం కలిపి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఈవో బాపిరెడ్డి,కార్యక్రమంలో జిల్లా జడ్జి అరుణ సారిక, ప్రోటోకాల్ జడ్జి గురునాథం, స్థానిక కోర్టు న్యాయాధికారులు శ్రీనివాస నాయక్ , బేబీ రాణి, కృష్ణప్రియ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, ఆలయ ఏఈఓ ఏపీఆర్ఓవిద్యాసాగర్ రెడ్డి, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ తోనే బడుగులకు రాజ్యాధికారం .

తెలుగు జాతీ గుండె చప్పుడు అన్న ఎన్టీఆర్

ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ విగ్రవిష్కరణ

మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు చేస్తా మంత్రి సవిత .



సోమందేపల్లి,**కదిలించే వార్త/ నవంబర్ 16:** సోమందేపల్లి : ఎన్టీఆర్ తోనే బడుగుల కు రాజ్యాధికారం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించారు. అంతకుముందు సోమందే పల్లె లోని కొత్తపల్లి క్రాస్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్టీఆర్ తోనే బడుగులకు రాజ్యాధికారం ఏర్పడిందని ఎన్టీఆర్ పేరే ఒక ప్రపంచమని ఈ పేరే ఒక చరిత్ర అన్నారు . తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ చిరస్థాయిలో ఉంటారని తెలుగోడి ఆత్మగౌరవాన్ని నినాదంతో ఢిల్లీ గడ్డను ఆనాటి ఢిల్లీ పెద్దలను గడగడలాడించారు . నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. అటువంటి సమయంలో అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశ పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం



చేశారన్నారు. సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ చైర్మన్లగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్ అవకాశమిచ్చారన్నారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి



రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. బడుగుల బాంధవుడైన అన్నఎన్టీఆర్ విగ్రహానికి తన జన్మధన్యమైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన తనలాంటి వారెందరికో రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజక వర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదేవిధంగా తండ్రికి తగ్గ తనయుడుగా బాలయ్య సినిమా రాజకీయ రంగంలో సింహంలా గర్జిస్తున్నారని, సమాజ సేవలోను బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారన్నారు



బసవతారకం ట్రస్ట్ చైర్మన్ గా క్యాన్సర్ వ్యాధి గ్రస్తులు కు ఆపద్బాంధవుడుగా నిలిచారన్నారు. అటు సినిమా రంగంలో ఇటు సామాజిక రంగంలో బాలయ్య చేస్తున్న సేవలు గాను అవార్డు ఆయనకు



దాసోహం అవుతున్నాయని అన్నారు. బాలయ్య చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించడం ద్వారా నా జన్మ ధన్యమైందని అని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , ధర్మవరం ఇంచార్జి పరిటాల శ్రీరామ్ , జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాలయ్య బాబు అభిమానులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో 06 గురు నేరస్థులపై పీడీ ఆక్ట్ నమోదు

తిరుపతి, క్రైమ్, **కదిలించే వార్త/ నవంబర్ 16:** జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజా శాంతి భద్రతకు, ఆస్తులకు ముప్పుగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై ముందస్తు చర్యగా %ాతీవజవత్అజవ ఇవ్వత్అశీఅ% పీడీ ఆక్ట్ కింద తిరుపతి జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. నేరానికి దారితీసే పరిస్థితులను ముందుగానే అరికట్టే ముఖ్య ఉద్దేశ్యంతో డ్రగ్స్, హత్య, హత్యాయత్నం, మహిళలపై నేరాలు, అక్రమ రవాణాదారులు, దోపిడీదారులు, గంజాయి మరియు మాదకద్రవ్య నేరస్థులు, రౌడీలు, అనైతిక రవాణా నేరస్థులు, భూ కబ్జాదారులు లాంటి నేరచరిత్ర గల వ్యక్తులపై పీడీ ఆక్ట్ అమలు చేయడం జరిగింది. జిల్లాలో నేరస్తులు ప్రజల భద్రతకు, ప్రజల ఆస్తులకు మరియు ప్రజల శాంతికి విఘాతం కలిగించే వారు ఎవరైనా కనిపించినపుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజల సహకారంతోనే ప్రమాదకర నేరస్తులను చట్టం ముందుకు తెచ్చి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వివిధ నేరాలలో పాల్గొన్న 06 మంది వ్యక్తులపై తిరుపతి జిల్లా పోలీసులు పీడీ ఆక్ట్ అమలు చెయ్యడం జరిగింది. ముఖ్యంగా సమాజంలో శాంతి భద్రతలకు ముప్పు కలిగించే వారిని గుర్తించి మళ్ళీ ఆ నేరాలను చేయకుండా నియంత్రించడానికి వారిపై పీడీ ఆక్ట్ నమోదు చేయడం జరిగింది. తిరుపతి జిల్లాలో పునరావృత/పదే పదే నేరాలలో పాల్గొంటున్న వారి సమాచారం సేకరించి ప్రత్యేక జాబితా తయారు చేయడం జరిగింది. వరుస దొంగతనాలు, ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే విధంగా వరుసగా నేరాలకు పాల్పడుతున్న నిందితుల కార్యకలాపాలను పూర్తిగా అణిచివేయాలనే దృఢ సంకల్పంతో చట్ట పరంగా కఠిన చర్యలలో భాగంగా పీడీ ఆక్ట్ ను అమలు పరచడం జరిగింది. నిందితులు తిరిగి నేరాలకు పాల్పడకుండా ముందుస్తుగా చర్య తీసుకోవడమే కాకుండా చట్టాన్ని ఉల్లంఘించాలనే ఆలోచన ఉన్నవారికి ఒక గుణపాఠంగా, చట్టాన్ని ఉల్లఘించే వారిపై కఠిన చర్యలలో భాగంగా ఈ చర్య తీసుకోవడం జరిగింది. డ్రగ్స్, గంజాయి అక్రమ మద్యం విక్రయాలు, భూకబ్జాలు చేసే వారిపై కూడా త్వోరలో పీడీ ఆక్ట్ చట్టం క్రింద్ర తీసుకురావడం జరుగుతుంది. తిరుపతి జిల్లాలో లక్షల మంది భక్తులు వచ్చి వెళుతుంటారు, కాబట్టి భక్తుల భద్రత, శాంతి భద్రతలపై విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలలో భాగమే చర్య. పి ఓ సి ఎస్ ఓ మైనర్ బాలికలపై అఘాయిత్యాల విషయంలో ప్రత్యేక దృష్టి ఉంచి వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడమే కాకుండా పదే పదే ఇటువంటి నేరాలకు పాల్పడితే




వారిపై కూడా పీడీ ఆక్ట్ నమోదు చేయడానికి సమాచారం సేకరించడం జరుగుతుంది.

జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐ.పి.ఎస్

**నిందితుల వివరాలు:**

01. షేక్ కాలేషా, సన్నాఫ్, ఖాజా మొహుద్దీన్, వయస్సు 33 సంవత్సరాలు, %=/శీ% చవటపాలెం గ్రామం, గూడూరు మండలం, తిరుపతి జిల్లా. ఇతను మొత్తం 10 కేసులలో నేరస్తుడు. ఇతనిపై గూడూరు 1 టౌన్, వాకాడు, గూడూరు 2 టౌన్, దర్గామిట్ట, వెంకటాచల సత్రం, వేదాయపాలెం పోలీస్ స్టేషన్ లకు సంబందించి గంజాయి మరియు మాదకద్రవ్యాలు, హత్య, నేరపూరిత అతిక్రమణ, ఆస్తికి నిప్పు పెట్టడం, హత్యాయత్నం, దొమ్మి కేసులలో నేరస్తుడిగా ఉన్నాడు. 02. కనుపూరు శ్రీహరి, జెమిని, వయస్సు 38 సంవత్సరాలు, అరుందతియపాలెం నివాసి, గూడూరు టౌన్, తిరుపతి జిల్లా. ఇతను మొత్తం 06 కేసులలో నేరస్తుడు. ఇతనిపై గూడూరు 1 టౌన్, వాకాడు, దర్గామిట్ట, గూడూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లకు సంబందించి గంజాయి, హత్య, దొమ్మి కేసులలో నేరస్తుడిగా ఉన్నాడు. 03. సయ్యద్ అజీమ్, వయస్సు 30 సంవత్సరాలు, మారుతీ నగర్, కొత్తపల్లి, కొర్లగుంట, తిరుపతి టౌన్ %ఱ% జిల్లా. ఇతను మొత్తం 14 కేసులలో నేరస్తుడు. ఇతనిపై తిరుపతి తూర్పు, అలిపిరి, తిరుపతి వెస్ట్, ఎం ఆర్. పల్లి, ఎస్ వి యు క్యాంపస్, తిరుచానూరు, మహిళ పోలీస్ స్టేషన్ లకు సంబందించి హత్య, హత్యాయత్నం, దొమ్మి, దొంగతనం, కిడ్నాప్, దౌర్జన్యాలు, గంజాయి, దౌర్జన్యంగా లాక్కోవడం కేసులలో నేరస్తుడిగా ఉన్నాడు. 04. వట్టికుంట అరుణ్ కుమార్, అరుణ్, వయస్సు 32 సంవత్సరాలు, కమ్మపల్లి గ్రామం, పులిచర్ల మండలం, చిత్తూరు జిల్లా. ఇతను మొత్తం 04 కేసులలో నేరస్తుడు. ఇతనిపై అలిపిరి, రామకుప్పం, సంబేపల్లి, ఈస్ట్ పోలీస్ స్టేషన్ లకు సంబందించి కిడ్నాప్, హత్య, దౌర్జన్యంగా లాక్కోవడం కేసులలో నేరస్తుడిగా ఉన్నాడు. 05. మీధూరి సునీల్, వయస్సు 29 సంవత్సరాలు, సాహెబ్ కలవకట్ట, నెల్లూరు, ప్రస్తుతం వెంకటేశ్వర పురం, జనార్దన రెడ్డి కాలనీ, పెన్నా నది వంతెన దగ్గర, నెల్లూరు టౌన్ వద్ద నివసిస్తున్నారు. ఇతను మొత్తం 34 కేసులలో నేరస్తుడు. ఇతనిపై శ్రీకాళహస్తి %×% టౌన్ మరియు %××% టౌన్, బి ఎన్.కండ్రిగ, తొట్టంబేడు, నెల్లూరు, కడప జిల్లా పోలీస్ స్టేషన్ లకు సంబందించి దొంగతనాలు, వరకట్నం, మట్కా కేసులలో నేరస్తుడిగా ఉన్నాడు. 06. ప్రసన్న కుమార్, %ూ/ూ% పోలయ్య, వయస్సు 32 సంవత్సరాలు, %=/ూ% సుల్లూరు, సూళ్లూరుపేట టౌన్, తిరుపతి జిల్లా. ఇతను మొత్తం 18 కేసులలో నేరస్తుడు. ఇతనిపై దొరవారిసత్రం, చిల్లకూరు, ఓజిలి, సులూరుపేట పోలీస్ స్టేషన్ లకు సంబందించి పగటిపూట ఇంటి దొంగతనం, దొంగతనాలు, హత్యాయత్నం, గంజాయి కేసులలో నేరస్తుడిగా ఉన్నాడు. ఈ నిందితులు తమ కార్యకలాపాల ద్వారా ప్రజల్లో భయభ్రాంతులు సృష్టిస్తూ, సామాజిక శాంతి భద్రతకు ముప్పుగా మారిన నేపథ్యంలో పీడీ యాక్ట్ కింద నిర్బంధించడం జరిగింది.

### జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐ.పి.ఎస్, మాట్లాడుతూ...

ప్రజా శాంతికి భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నేరానికి దారితీసే చర్యలను ముందుగానే గుర్తించి, కఠినంగా స్పందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం. ప్రజల భద్రత, శాంతి కాపాడటానికి తిరుపతి జిల్లా పోలీసులు నిరంతరంగా కృషి చేస్తుమని అన్నారు. తిరుపతి జిల్లా పోలీసులందరు తమ పరిధిలో నేరచరిత్ర గల, గూండా, డ్రగ్ మొదలగు చర్యలపై గట్టి పర్యవేక్షణ కొనసాగించి వారి సమాచారం సేకరించి ప్రత్యేక జాబితా తయారు చేయాలని అదేశించడమైనది. జిల్లా పోలీస్ అధికారులు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి: ప్రజా శాంతికి భంగం కలిగించే ఏదైనా కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కి (ఫోన్: 112) సమాచారం అందించాలి, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# విదేశీ వైద్య విద్య పేరుతో భారీ ఫీజులు వసూలు

రిజిస్టర్ కానీ వైద్య కళాశాలలు

దొంగ సర్టిఫికెట్లు మంజూరు చేస్తూ

లెక్కల రూపాయలు అర్జిస్తున్న కేటుగాళ్ళు

తిరుపతి, **కదిలించే వార్త/ నవంబర్ 16:** హైదరాబాదుకు చెందిన ఈడి ప్లస్ అనే కన్సల్టెన్సీ నడుపుతున్న సిసియు కాలేజీ ఓనర్లు మా రెడ్డి వెంకటరెడ్డి చైతన్య రెడ్డి లు విదేశాలలో వైద్య విద్య అందిస్తామని మాయమాటలు చెప్పి విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని మదనపల్లికి చెందిన లక్ష్మీ తాయారమ్మ కర్నూలు కిందిన కౌశిక్ లు ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తమ ఆవేదనను వెల్లబుచ్చారు. అమెరికాకు చెందిన సెంట్రల్ కొలంబస్ యూనివర్సిటీ పేరుతో మెడికల్ కాలేజీ నలుపుతూ ఎంబీబీఎస్ జాయింట్ చేస్తానని చెబుతూ హైదరాబాదు నందు వెంకటరెడ్డి చైతన్యలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారు తెలియజేశారు ఒక్కొక్కరి వద్ద దాదాపు



35 లక్షల రూపాయలు ఫీజు తీసుకొని 30 మంది విద్యార్థుల ను మోసగించారని డబ్బులు చెల్లించమని అడిగితే మాపై దౌర్జన్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. కొలంబస్ యూనివర్సిటీ కాలేజీకి ఎలాంటి అక్రిడిటేషన్ లేదని కాలేజీలో కూడా అన్ని సబ్జెక్టులకు ఇద్దరూ లెక్చరర్లు మాత్రమే ఉంటారని వారు కూడా కాలేజీకి సక్రమంగా రాక విద్యను బోధించే వారి కాదని తెలిపారు. అక్కడ జరుగుతున్న విషయాలు మీ తల్లిదండ్రులకు తెలియకూడదని వారిని బెదిరించి మీరు చదివిన చదవకపోయినా సర్టిఫికెట్లు ఇస్తామని సుమారు 8 నెలలుగా అక్కడే ఉంచుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని వారు తెలిపారు. మొదటి సంవత్సరం పూర్తి అవ్వగానే తర్వాత ఇండియాకు పంపించే ముందు సెకండ్ ఇయర్ ఫీజు కడితేనే మిమ్మల్ని ఇండియాకు పంపిస్తామని పాస్పోర్ట్ ఇస్తామని పిల్లలను బెదిరించి ఫీజు కట్టించుకున్న తర్వాత పాస్పోర్ట్ కేతికించి ఇండియాకు పంపించేశారని వారు పేర్కొన్నారు. మోసపోయామని తెలుసుకొని వారిని నిలదీయగా మా డబ్బులు మాకు చెల్లించమని అడిగితే మీ ఇష్టం వచ్చినట్లు మీ ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అని మాపై దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు వాపోయారు. ఈ విషయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబులకు ఫిర్యాదు చేసే న్యాయం కోరేమని వారు మదనపల్లి లోని టూ టౌన్ కు ఆదేశాలు ఇచ్చారని కానీ పోలీసులు ఏమాత్రం కేసు నమోదు చేసుకోకుండా వారు ఆవేదన వ్యక్తం చేశారు. కౌశిక్ అనే విద్యార్థి ఐదు సంవత్సరాలు అతని వద్ద ఉంచుకొని ఒక కోటి 20 లక్షల రూపాయలు ఫీజు వసూలు చేసి సర్టిఫికెట్స్ లేవు ఏం చేసుకుంటావో అని బెదిరించి గట్టిగా అడిగినందుకు మనుషులు పెట్టి కొట్టించాడని వాపోయాడు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వెంకటరెడ్డి చైతన్య రెడ్డి ఇరువురిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో విద్యార్థి తల్లిదండ్రులు ఎం లక్ష్మి తాయారమ్మ కే రంగారావు బెల్లం శ్రీనివాసులు బాధిత విద్యార్థి కౌశిక్ పాల్గొన్నారు.

## రికార్డులు ఉన్నా నిర్మాణాలు కొనసాగించలేకపోతున్నాం

కబ్జాదారుల దౌర్జన్యం అరికట్టండి

స్థల యజమానురాలు జ్యోతశ్వరి వేడుకోలు




తిరుపతి, **కదిలించే వార్త/ నవంబర్ 16:** డబ్బులు పెట్టి కొనుక్కున్న సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుందామని ఉద్దేశంతో నిర్మాణాలు చేపడుతుంటే దౌర్జన్యం గా కబ్జాదారులు కొందరు వచ్చి మాపై దౌర్జన్యం చేస్తున్నారని ఎం ఆర్ పల్లి ప్రాంతానికి చెందిన బాధితురాలు ఆర్ జ్యోతిస్వరి తన ఆవేదనను మీడియా ముందు వివరించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివరాలలోకి వెళితే తిరుపతిలోని ఎంఆర్ పల్లి న్యూ బాలాజీ కాలనీలో సర్వే నెంబర్ 303/1లో రెండు ఇంటి స్థలాలను 1986లో కొనుగోలు చేసి పట్టాలు పొంది ఉన్నామని ఆమె తెలియజేశారు. రికార్డులు పరంగా అన్నీ ఉన్నాయని అక్కడ నిర్మాణం చేపట్టేందుకు వెళితే కేరళ కిరణ్ కుమార్ శేఖర్ రెడ్డి హేమంత్ బాలసుబ్రమణ్యం అయ్యంగార్ లో మాపై దౌర్జన్యానికి దిగి నిర్మాణాలు చేపట్టనీకుండా అడ్డుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు అందుబాటులో లేరని తెలిపారు. పైగా ఇది సివిల్ మ్యాటరు కోటిలో గెలుచుకోమని ఉచిత సలహాలు ఇచ్చారని ఆమె తెలిపారు. మావద్ద స్థలాలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయని ఆమె తెలిపారు ఇది స్మశాన వాటికకు సంబంధించినది కాదని సంబంధిత అధికారులు తెలియజేసిన దౌర్జన్యకారులు మాపై కావాలని నిర్మాణాలు చేపట్టిన అడ్డుకుంటున్నారని ఆమె తెలిపారు. సార్ నమస్తే ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## శ్రీవారి మెట్టు వద్ద ఘనంగా కార్తీక వనభోజనం

తిరుపతి, **కదిలించే వార్త/ నవంబర్ 16:** మండలంలోని శ్రీవారి మెట్ల వద్ద పవిత్ర కార్తీకమాసం సందర్భంగా పార్వేట మండపంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవరులను ఊరేగింపుగా పార్వేటిమండపానికి తీసుకొచ్చారు. స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం పార్వేట మండపంలో మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు కార్తీక వనభోజనోత్సవం జరిగింది. ఈ కార్తిక వనభోజన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో పి.వరలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ లు రాజ్ కుమార్, రమేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ లు ధనశేఖర్, ముని కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**ఫోటో రైట్ అప్స్**

1. శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకన్న ఉత్సవ విగ్రహాలకు స్నప్న త్రిమంజనం నిర్వహిస్తున్న అర్చకులు.
2. భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేస్తున్న టిటిడి సిబ్బంది.
3. విశేష అలంకరణలో స్వామి అమ్మవార్లు.

